విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 17, జూలై 2023

గోలీ టమోటాకి భలే డిమాండ్..!!

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : టమోటా ధర సెంచరీ దాటి కిలో రూ.120లు పలుకుతుండడంతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. ధర ఎక్కువైనా కొందామంటే డిమాండ్‌కి తగ్గట్టుగా ఉత్పత్తి లేకపోవడంతో నాణ్యమైన టమోటా కాయలు మార్కెట్ లో అందుబాటులో లేవు. దీంతో గోలీ టమోటా వైపు వినియోగదారులు ఎగబడుతున్నారు. కిలో రూ60-రూ70 లకు గోలీ టమోటా అందుబాటులో ఉంది. మరో నెలరోజుల పాటు గోలీ రకం టమోటా తో సరిపుచ్చుకోవాల్సిందేనని వ్యాపారస్తులు కూడా చెప్తున్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు టమోటా ధర తగ్గిస్తామని సబ్సిడీతో మార్కెట్ యార్డ్ లో అందుబాటులో ఉంచుతామని ప్రకటనలు చేసిన అది ఆచరణ లోకి రాలేదని జనం వాపోతున్నారు. కళ్యాణదుర్గం పట్టణంలో గోలి టమోటా కి జనం ఎగబడుతున్నారు. ఇక్కడికి సమీపంలో కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో గోలీ రకం టమోటా పండుతుండడంతో అక్కడినుంచి వ్యాపారులు ఇక్కడికి తీసుకువచ్చి వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నారు.

కృష్ణాజలాల తరలింపులో వికే చేసిన కృషి ఎనలేనిది

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : రాయలసీమ ప్రాంతానికి కృష్ణా జలాలు తరలించడంలో సీపీఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ వికె ఆదినారాయణ రెడ్డి చేసిన కృషి మరువ లేనిదని ఆపార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నా రు. ఈ మేరకు ఆదివారం మీడి యా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ కామ్రేడ్ వికె ఆదినారా యణ రెడ్డి భారత స్వాతంత్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని ఆ క్రమంలోనే జైలు జీవితం గడిపాడని గుర్తు చేశారు. భూ స్వాములు, పెత్తందార్ల ఫ్యాక్షనిజానకి వ్యతిరేకంగా వికె చేసిన పోరాటం భావి కమ్యునిస్టులకు ఆదర్శమని కొనియాడారు. ఈనెల 18న జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో కామ్రేడ్ వికె ఆదినారా యణ రెడ్డి 26వ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సీపీఐ శ్రేణులు కామ్రేడ్ వికె ఆదినారాయణరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులను ఆహ్వానిం చాలని సూచించారు. అంతేకాకుండా ఈనెల 19న సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు జాఫర్ తెలిపారు. సభ్యులందరూ విధిగా సకాలంలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ప్రజా సింహ గర్జన సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని శ్రీకృష్ణుని దేవాలయం వద్ద ఆదివారము నియోజక వర్గ యాదవ సంఘం అధ్యక్షుడు డాక్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజా సింహ గర్జన సభను జయప్రదం చేయండని వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో గుంటూరులో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ప్రజా చైతన్య వేదికపై ఆంధ్ర ప్రదేశ్ ప్రజా సింహ గర్జన సభ జరుగు తుంది. కావున నియోజకవర్గ స్థాయిలోని గ్రామ, పట్టణాలలో ఉన్న బీసీలంతా ఐక్యమై ప్రజా సింహ గర్జన సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి జయ ప్రదం చేయాలని కోరారు. లింగమయ్య యాదవ్, గంగరాజు, వినోద్‌కుమార్ యాదవ్, గంగన్న, ఆదినారాయణ, రామాంజనేయులు యాదవ్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ కి నంది అవార్డు

విశాలాంధ్ర - శింగనమల : మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన శ్రీరామ చెక్కభజన సీనియర్ గురువు మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప కు బంగారు నంది అవార్డు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో శ్రీకోదండరామ చెక్కభజన సీనియర్స్ విభాగంలో శింగనమల మండలం చిన్న జలాలపురం గ్రామానికి చెందిన సీనియర్ చెక్కభజన గురువు కుల్లాయప్పకు సుందరయ్యా విజ్ఞాన కేంద్రంలో అవార్డును ప్రధానం చేసి ఘనంగా సన్మానించడం జరిగినది. సన్మానించిన పెద్దలు తెలంగాణ జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ కోదండరాం, వల్లూరి సంస్థల గ్రూప్ అధినేత శ్రీనివాస్ రాజ్, తెలంగాణ గృహ నిర్మాణ చైర్మన్ శ్రీనివాసులు, నేషనల్ సెన్సార్ బోర్డు సభ్యులు తదిత రాజకీయ నాయకులు, మేధావులు వివిధ రంగాల కళాకారులు, కళాపోషకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వనరులను నిలువునా దోచేస్తున్నారు

విశాలాంధ్ర-రాప్తాడు : ఎమ్మెల్యే తోపుదుర్తి కుటుంబ సభ్యులు ప్రకృతి వనరులను మాజీ మంత్రి పరిటాల సునీత ఆరోపించారు. రాప్తాడు మండలంలోని గోళ్లపల్లి గ్రామంలో వైసీపీ నుంచి టిడిపి లోకి మాజీ మంత్రి సమక్షంలో 15 కుటుంబాల సభ్యులు ఆదివారం చేరారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ దోమలు ఎక్కువగా ఉన్నాయంటే.. నేనేమైనా బ్యాట్ తో ఊపాలా అని రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సమాధానం ఇస్తున్నారని ప్రజలు ఆవేదన చెందడం ఆశ్చర్యానికి గురి చేస్తోందన్నారు. ప్రజలు మాట్లాడుతూ ఇటీవల కాలంలో అధికార పార్టీ నాయకులు అలాగే ప్రభుత్వం నుంచి వారు ఎదుర్కొన్న ఇబ్బందులను వివరించారు. గ్రామాల్లో సమస్యలు ఏమున్నా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఇన్సూరెన్స్ విడుదల చేస్తే మా పక్క పొలం వారికి ఇన్సూరెన్స్ వచ్చింది మాకు మాత్రం రాదన్నారు. వర్షాధారంగా ఇన్సూరెన్స్ ఇస్తున్న నేపథ్యంలో పక్క పొలం వారికి ఇన్సూరెన్స్ ఇచ్చి ఇంకో పొలానికి ఇవ్వకుండా ఎలా పోతారని ప్రశ్నించారు. ఏ సమస్యలు ఉన్నా పట్టించుకోకపోవడమే కాకుండా తమపై నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని అందుకే వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. పాల డైరీ పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ.10 వేలు వసూలు చేశారని.. ఇలా రూ.10కోట్లు వసూలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకున్నారని ఆరోపించారు. తాము ఎన్నోసార్లు దీనిపై ప్రశ్నించిన తర్వాత నాలుగేళ్లకు ఈ డైరీ ప్రారంభించారన్నారు. నాలుగేళ్ల క్రితం 10,000 ఇచ్చిన మహిళలకు ఇప్పటివరకు ఎంత లాభం ఇచ్చారని నిలదీశారు. మరోవైపు రైతుల పంట నష్టపోతే సీఎం జగన్ ఇచ్చిన ఇన్సూరెన్స్ చూస్తే ఆశ్చర్యం వేస్తోందన్నారు. ఒక్కో రైతుకు రూ.150 నుంచి రూ.500 లోపు కూడా వచ్చిందని ఈ ఇన్సూరెన్స్ మొత్తాన్ని సీఎం జగన్ కే పంపుతున్నారని అన్నారు. ఏ గ్రామంలో అయినా అందరికీ ఒకేలా ఇన్సూరెన్స్ వస్తుందని కానీ ఇక్కడ మాత్రం వారికి ఇష్టం వచ్చిన వారికి పరిహారం వస్తోంద న్నారు. జిల్లాలో మంత్రి ఉషశ్రీ చరణ్ నియోజకవర్గానికి సీఎం జగన్ వచ్చారని కనీసం ఆ మహిళా మంత్రి కూడా రైతుల సమస్యల గురించి ప్రస్తావించలేదని విమర్శించారు. విజయం కోసం కృషి చేయాలని సునీత సూచించారు. పార్టీలోకి చేరిన వారిలో వార్డు మెంబరు బోయ పోతన్న, చిన్నపరెడ్డి, బి ప్రసాద్ దంపతులు, బోయ ఆంజనేయులు, వైకృష్ణయ్య, ఆటో మురళి, తలారి రామాంజనేయులు, బి మల్లేషు, నారాయణమ్మ, అనంతమ్మ, ఎం.నరేష్, బాల కృష్ణ, పుల్లారెడ్డి ఉన్నారు.మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని.. రోడ్లు వచ్చాయని వారు స్పష్టం చేశారు. టిడిపి కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శిదగ్గుబాటిశ్రీనివాసులుఇతరనాయకులు పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులపై మారునాయుధాలతో దాడి

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా వద్ద ఘర్షణ చోటు చేసుకుంది. కుక్కల ప్రశాంత్,బోయ వెంకటేష్ ల పై మారునాయుధాలతో దాడి చేయగా గాయపడిన వ్యక్తులను స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన బాధితుల వివరణ మేరకు ప్రతాప్,కుక్కల ప్రశాంత్ ఇద్దరు మిత్రులని ఇద్దరి మధ్య గత రెండు రోజులుగా ఘర్షనచోటుచేసుకుందని అయితే శనివారం రాత్రి ట్రావెల్స్ బంగ్లా దగ్గర ప్రతాప్, దూమ్ వినోద్, బెంగాల్ అనిల్,మునీమ్, నెట్టికల్లు, మస్తాన్ అనే వ్యక్తులు కుక్కల ప్రశాంత్,వెంకటేష్‌ల పై తలమీద,కాళ్లు చేతుల పై మారున ఆయుధాలతో తమ పై దాడి చేశారని తెలిపారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

జగనన్న సురక్షను నీరు కార్చిన అధికారులు

విశాలాంధ్ర - శెట్టూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఎవరికైనా సంక్షేమ పథకాలు రేషన్ కార్డుఏవైనా సర్టిఫికెట సమస్యలుంటే వాటిని త్వరగా పరిష్కరించి లబ్ధిదారులకు ఆయా సర్టిఫికెట్లు లేదా సంక్షేమ పథకాలు వర్తింపచేయాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం పేరుతో దాదాపుగా11రకాల సర్వీసులు ప్రజలకు అందించే లక్ష్యంతోనే కార్యక్రమం ప్రారంభించింది. ఒక క్యాస్ట్ ఇన్కమ్, ఆధార్ మొబైల్ లింక్, తప్ప ఏ సర్వీసులు కూడా ప్రజలకు అందడం లేదని సమస్యలే పరిష్కరించలేనప్పుడు ఇలాంటి కార్యక్రమం ఎవరికోసం నిర్వహిస్తున్నారు. అర్థం కావడం లేదని కార్యక్రమంకు హాజరైన ప్రజలు చర్చించుకున్నారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించి ప్రజలకు అందవలసిన 11 సర్వీస్ పైన ప్రజలకు అన్ని సర్వీసులు ఫ్రీగా అదే విధంగా చూడాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

గిరిజన హక్కుల రక్షణ కరువైంది

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : ప్రకృతి కాపాడుతూ కాలుష్య నియంత్రణకు పాటుపడుతున్న గిరిజన హక్కుల రక్షణ కరువైందని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో ఏపీ గిరిజన సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా సహాయక కన్వీనర్ కృష్ణ నాయక్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 75సం" గడిచిన అడవి బిడ్డల ఆక్రందనలు పెరుగుతున్నాయి కానీ చట్టాలు అమలు చేయడంలో పాలకుల నిర్లక్ష్యం తేటతెల్లాడ అవుతుందన్నారు. రాయచోటికి కూతవేటు దూరంలో ఉన్న కదిరి, మదనపల్లి ప్రాంతాల్లో గిరిజన అడవి బిడ్డలను ముంబైలోని వ్యభిచార గృహాలకు తరలిస్తున్న దీన స్థితి నెలకొనడానికి ప్రభుత్వం వైఫల్యం ఎందుకు నిదర్శనం అన్నారు. గిరిజనుల పక్షాన నిలబడి హక్కులపై పోరాడితే దమనకాండ తప్ప స్పందన లేదు.. ప్రకృతి సిద్ధ అటవీ ఉత్పత్తుల సేకరణ నిలిచిపోయి అటవీ స్మగ్లింగ్ కేసులు, అమాయక గిరిజనులు జైలు పాలు చేసి వారి కుటుంబంలో అనాథలుగా మారుస్తున్నారు. గిరిజనుల భాష, సంస్కృతి సాంప్రదాయాలను సంపద ప్రభుత్వ ఆధిపత్యం భావజాలంతో గిరిజన ఉనికి ప్రశ్నార్థకంగా మారి పరిస్థితి వచ్చింది. అడవి బిడ్డల ఉన్నత చదువులు ఆశయాలు అడియాసలు అవుతున్నాయని, సరైన పోషక పదార్థాలు, ఆరోగ్య సంరక్షణ కరువై అస్తిపంజరాలగా మారి గిరిజన పిల్లలు వీధుల్లో తిరుగుతూ భిక్షాటన చేసుకునే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. గిరిజనుల హక్కుల రక్షణ, విద్య, వైద్యం,శిక్షణ, ఉపాధి కల్పన, మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కిడ్నీ బాధిత విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శెట్టూరు : కళ్యాణదుర్గం నియోజకవర్గం మండలం పరిధిలో మోరెపల్లి గ్రామానికి చెందిన శంకరమ్మ, ఆమె భర్త ఎర్రిస్వామి గార్ల కూతురు భారతి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. గత కొంత కాలంగా భారతి కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. భారతి తండ్రి వికలాంగుడు అయినా కూడా కుటుంబ పోషణ కోసం కళ్యాణదుర్గం లో కీర్తి సప్లయర్ లో పని చేస్తున్నారు. భారతి ప్రతి నెల కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలి, కానీ ఈ నెల ఆసుపత్రికి వెళ్ళడానికి ఖర్చులకు లేక ఇంట్లోనే ఉంటూ అటు కళాశాలకు వెళ్లకుండా అనారోగ్యంతో బాధ పడుతూవుంది. ఈ విషయం ఉపాధ్యాయుడు బద్దెనాయక్ కు భారతి తాతగారైన ఓబులేషప్ప విషయం తెలియ జేయగా స్పందించిన ఉపాధ్యాయుడు బద్యే నాయక్ తన మిత్రులు జయ ఎలక్ట్రానిక్ నిర్వాహకులు విజయ్ మరియు వారి మిత్రుడు లక్ష్మి స్టోర్స్ నిర్వాహకులు సురేంద్ర ఇద్దరూ కలసి రూ.8000, బద్దేనాయక్ రూ.2,000 మొత్తం రూ.10,000 అందజేసి మానవత్వం చాటుకున్నారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మిషన్ రాయలసీమ నినాదంతో ప్రజల్లోకి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నారా లోకేష్ సారథ్యంలో నాలుగేళ్ల రెండు నెలల కాలంలో ప్రజా అజెండాతోనే ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో మిషన్ రాయలసీమ కార్యక్రమంలో నియోజకవర్గ చర్చ వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైసీపీ దుర్మార్గాలు ఎండ కడుతూ యువతకు భరోసా కల్పించేందుకు చేపట్టిన యువగలం పాదయాత్ర ఒక జైత్రయాత్రలా సాగుతోందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో పై ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నిలబట్ట నారాయణ తలారి సత్తి బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ శ్రీరాములు సురేంద్ర అనిల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-శెట్టూరు : జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యభాసం1991-92 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. శెట్టూరు గ్రామంలో ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గురువుని అందరినీ పూలమాలతో పూలతో చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఏర్పాటుచేసిన సమావేశం మాట్లాడుతూ ఆనాటి పాఠశాలలో మరుపురాని మధురమైన క్షణాలు ఎన్నో ఉన్నావని, గురువులు విద్యతోపాటు, సమాజంలో ఎలా బతకాలని నేర్పిన మహోన్నతమైన గురువులని, వారందరికీ పాదాభివందనాలని తెలియజేశారు.గురువులు తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానంతోనే సమాజంలో గౌరవంగా బతుకుతున్నామని, పూర్వ విద్యార్థులు తెలియజేశారు. పూర్వ విద్యార్థుల అపురూప కలయిక ద్వారా చదువుల తల్లి ఒడిలో విద్యను అభ్యసించి వేరు వేరు చోట్ల స్థిరపడి తాము ఎక్కడ జీవిస్తున్న దాదాపుగా 31ఏళ్ల తర్వాత మేము చదివిన పాఠశాలలో మా గురువులతో ఇలా కలవడం చాలా సంతోషకరమైన విషయం అని పూర్వ విద్యార్థులు తెలియజేశారు. నాటి యువత ఆసక్తిగా వినడమే కాకుండా ఆ ప్రదేశంలో తిరిగే అల్లరి చేసిన గుర్తులను మరోసారి స్మరించుకున్నారు. ఉద్యోగరీత వేరే వేరే చోట్ల ప్రాంతంలో స్థిరపడి సొంత ఊరుని పరిచయం చేసుకున్న ఆనందంలో మురిసిపోయారు. గురువులతో కలిసి ఆనాటి బంధాలు అతుక్కునిపోయేలా తమ ఆత్మీయులను యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మేం చదువుకున్న పాఠశాలలో మా స్నేహితుడు ఫిరోజ్ ఖాన్ ఇప్పుడున్న పాఠశాలకు హెడ్మాస్టర్ పాఠశాలలో పనిచేయడం చాలా సంతోషకరమైన విషయం ఆత్మీయుల సమక్షంలో సన్మానించడం సంతోషకరమని పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తెలిపారు. డప్పు వాయిద్యాలు మధ్య గురువులకి ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హిందీ టీచర్ ఇషాక్ , వేణుగోపాల్, మాధవ రెడ్డి మల్లేష్ రెడ్డి, పూర్వ విద్యార్థులు ఫిరోజ్ ఖాన్, మురళి కృష్ణారెడ్డి, రంగప్ప, వీరేష్, భాస్కర్, రాఘవేంద్ర, వన్నూరు స్వామి,లక్ష్మి, కాంతమ్మ, రుక్మిణి, అనురాధ, సుదర్శన్, నారాయణ, కెచప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ జాతీయ అధ్యక్షులుగా గుత్తా హరిసర్వోత్తమ నాయుడు

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ జాతీయ అధ్యక్షులుగా ప్రముఖ కవి, రచయిత, సామాజిక కార్య కర్త గుత్తా హరిసర్వోత్తమ నాయుడు ఎంపికయ్యారు. ఈ మేరకు అకాడమీ అంతర్జాతీయ ఛైర్మన్, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఉత్తర్వులు జారీచేశారు. అకాడమీ విస్తృత సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా నిర్ణయించారని తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందన్నారు. రెండేళ్ల పాటు 2023-2025 కాలానికి గుత్తా హరి జాతీయ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించాలని డా. కత్తిమండ ప్రతాప్ కోరారు. ఐ.ఎస్.ఓ. గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులుగా, జాతీయ సమన్వయకర్తగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా గుత్తా హరి విశేష సేవలందిస్తున్నారు. తనపై విశ్వాసంతో మూడు ప్రధాన బాధ్యతలను అప్పగించడమే గాక, ప్రస్తుతం అకాడమీ జాతీయ అధ్యక్షుడిగా నియమించిన ఛైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ కు గుత్తా ధన్యవాదాలు తెలిపారు. ఛైర్మన్ అందిస్తున్న ప్రోత్సాహంతో సంస్థ అభివృద్ధికి, సాహిత్య సేవకు పునరంకితమవుతానన్నారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సమన్వయకర్త, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ కమిటీ సభ్యులు, తదితరుల సహకారానికి గుత్తా హరి కృతజ్ఞతలు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మక సంస్థ శ్రీశ్రీ కళావేదిక సేవలో అంకితభావంతో నిరంతర కృషి కొనసాగిస్తున్న గుత్తా హరిసర్వోత్తమ నాయుడు అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన సంస్థతో ఆయనకు సుదీర్ఘ అనుబంధం వుంది. గతంలో సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా, ప్రపంచ కవితోత్సవం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షుడిగా గుత్తా హరి విశేష సేవలందించారు. మైసూరులో తెలుగు - కన్నడ కవితా గోష్టి నిర్వహణలో తనదైన భాగస్వామ్యం వహించారు. అనంతపురం జిల్లా యువజన కమిటీ గౌరవాధ్యక్షుడుగా వుంటూ సాహిత్యంలో యువతరాన్ని ప్రోత్సహిస్తున్నారు. జిల్లా రచయితల సంఘం (జిరసం) అధ్యక్షుడుగా, ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా, జిల్లా కార్యదర్శిగా వివిధ బాధ్యతల్లో సుదీర్ఘకాలం కొనసాగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ (ఏపిజిపి) రాష్ట్ర సభ్యులుగా తనదైన శైలిలో సేవలందించారు. శ్రీశ్రీ కళావేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రపంచ రికార్డు సభల్లో తనవంతు భాగస్వామ్యం వహిస్తున్నారు. ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ సి.ఈ.ఓ.గా, వనిత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులుగా, అనంత సాహితీ ప్రస్థానం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా బహుముఖ సేవలందించారు. అధికార భాషా సంఘం జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సభ్యులుగా, ఉదయ్ విద్యాసంస్థల సిఈఓగా, ఏపి చిన్న - మధ్య తరహా పత్రికల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్‌గా పనిచేశారు. సాహిత్య భారతి అధ్యక్షులుగా, మహాత్మా గాంధీ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. గుత్తా హరి రాస్తున్న కవితలు, వ్యాసాలు పలు పత్రికలు, ప్రత్యేక సంచికల్లో ప్రచురితమవుతున్నాయి. ఆయన రచనలు, సేవలకు గుర్తింపుగా ఇప్పటికే పలు అవార్డులందుకున్నారు. 2012 జనవరిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డును అప్పటి కలెక్టర్ వి. దుర్గాదాస్ చేతులమీదుగా అందుకున్నారు. శ్రీశ్రీ కళావేదిక సభల్లో పలు పురస్కారాలు, సత్కారాలు పొందారు. పలు సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థలు అనేకసార్లు ఘనంగా సత్కరించాయి.

గుత్తా హరి ఎంపిక పట్ల హర్షం....శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ఉపాధ్యక్షులు, జాతీయ సమన్వయకర్త గుత్తా హరిసర్వోత్తమ నాయుడు ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ జాతీయ అధ్యక్షునిగా ఎంపికవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పి. రమేష్ నారాయణ, ప్రముఖ విద్యావేత్తలు నల్లాని రాజేశ్వరి, గొర్తి వెంకటస్వామి, హైకోర్టు న్యాయవాది సాకే నరేష్, శ్రీశ్రీ కళావేదిక యూనివర్శిటీ విభాగం రాష్ట్ర కన్వీనర్ డా. బత్తల అశోక్ కుమార్, వేదిక అనంతపురం జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి టివి రెడ్డి, కార్యదర్శులు డి. కుల్లాయప్ప, ఎస్. రామాంజనేయులు, పేరూరు బాలకృష్ణ, అల్తాఫ్, పాల్వాయి రాధిక, తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షుడు, ప్రముఖ సాహితీవేత్త డా. వి.ఆర్ రాసాని, జిల్లా అధ్యక్షుడు సురేంద్ర రొద్ద, జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి అరవ జయపాల్, గంజాం భ్రమరాంబ, విజయకుమారి, ధనాశి ఉషారాణి, వడ్డి జగదీష్ తదితరులు అభినందనలు తెలిపారు.

లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ : లయన్స్ క్లబ్ అధ్యక్షు లుగా సప్తగిరి మల్లికార్జున చేసిన సేవలు మరువ లేనివని ఆయన అధ్యక్షులుగా కొనసాగి నప్పుడు ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ లయన్స్ క్లబ్ యొక్క ప్రతిష్టతను పెంచారని పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు ప్రశంసిం చారు. ఆయన పదవీకాలం పూర్తయిన సందర్భంగా ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో పలువురు సప్తగిరి మల్లికార్జున యొక్క సేవలను ప్రశంసించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు మల్లి కార్జున మాట్లాడుతూ క్లబ్బు యొక్క సభ్యుల సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎంసీ జయకృష్ణ, కోశాధికారి శ్రీరాము లు, సభ్యులు లక్ష్మీనారాయణ ప్రభాకర్ నాయుడు, నాగేశ్వరరావు విశ్వనాథ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో నట్టేట మునిగిన రైతులు

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : ప్రతి ఏడాదీ రైతులు ఏదో ఒక రూపంలో నష్టపోతూనే ఉన్నారు. నకిలీ విత్తనాలు ఓ వైపు...అకాల వర్షాలు మరోవైపు రైతులకు నష్టాలను తెచ్చి పెట్టాయి. దేశానికి రైతే వెన్నెముక, రైతే రాజు అంటూ చెప్పడం తప్ప రైతులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టడం లేదు. బొమ్మనహాల్ మండలం బొల్లనగుడ్డం గ్రామంలో నకిలీ ప్రొద్దుతిరుగుడు విత్తనాలతో రైతులు నట్టేట మునిగారు మే నెలలో ప్రొద్దుతిరుగుడు పంటను సాగు చేసి వేలాది రూపాయలు పంటను కోల్పోయారు. గ్రామానికి చెందిన మల్లికార్జున అనే రైతు తన నాలుగు ఎకరాల పొలంలో ప్రొద్దుతిరుగుడు విత్తనాలు కొనుగోలు చేశాడు అదే గ్రామానికి చెందిన హనుమంత రెడ్డి అనే కౌలు రైతు రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని ప్రొద్దుతిరుగుడు విత్తనాలను బళ్లారిలోని బసిగణ్ణే సీడ్స్ దుకాణంలో ఎస్‌బి 293 రకం ను ఒక కేజీ, రూ.2200 ప్రకారం కొనుగోలు చేశామన్నారు. పొద్దుతిరుగుడు పంటలో కూడా పువ్వు మగ్గిన తర్వాత చూస్తే అన్ని తాలుగింజలు, ఒక్కొక్క పూవులో 15 విత్తనాల కంటే ఎక్కువ లేకపోవడంతో రైతులు అవాక్కయ్యారు. పంట మంచి దిగుబడి వస్తుందని ఈ యాజమాన్య పద్ధతులు పాటించాలని విత్తన డీలర్లు చెప్పడంతో ఆ విధంగా యాజమాన్య పద్ధతులు పాటించి పంట వేశామన్నారు. కానీ పంట చేతికందే సమయంలో ఒక్కో చెట్టుకు 10నుంచి 15 రావడం, తాలుగింజలు పడటంతో పెట్టుబడి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్టు కూడా పెద్దగా పెరగలేదు అని తెలిపారు. రైతులను మధ్య పెట్టి విత్తనాలను అంటగడుతున్న డీలర్లు పంటలు దెబ్బతిన్న తమకు తెలియదంటూ చేతులెత్తేస్తున్నారు. ఒక ఎకరానికి రూ.40వేలు పైగా పెట్టు బడి పెట్టి నట్లు బాధిత రైతులు తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి అని కోరారు.

బ్యాంక్ ఓబులేసు పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - ఉరవకొండ : వైస్సార్సీపీ ఉరవకొండ పట్టణ అధ్యక్షుడు చల్లా ఓబులేసు నిబద్ధతకు..మంచితనానికి మారుపేరుగా నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి కొనియాడారు. స్వర్గీయ చల్లా ఓబులేసు సంస్మరణ సభను ఆదివారం స్థానిక ఉరగాద్రి కళ్యాణ మండపం నందు మాజీ జెడ్పిటిసి తిప్పయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఓబులేసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఒక నిముషం పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఓబులేసుతో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తుకు చేసుకున్నారు.విద్యార్థి సంఘం నాయకుడుగా.. ఉద్యోగం వచ్చాక బ్యాంక్ ట్రేడ్ యూనియన్ నేతగా రిటైర్మెంట్ తరువాత వైస్సార్సీపీ లీడర్ గా పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. ఆయన మృతి తీవ్రమయిన బాధ,తీరని లోటు కలిగించాయన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేస్తూ స్వలాభం కాకుండా ఎదుటివారికి కష్టమొచ్చిన తన సొంత పనిగా భావించేవారన్నారు. ఓబు లేసు మరణం వైస్సార్సీపీ కి తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని కోరుకున్నారు. అలాగే ఓబులేసు కుటుంబ సభ్యులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని విశ్వేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. ఓబులేసు వామపక్షా పార్టీ బావాలను పునికి పుచ్చుకొని ఎక్కడ ఉన్నా నిజాయితీగా, ధైర్యంగా పనిచేయగలిగారని రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు వీరన్న, గ్రామీణ బ్యాంక్ విశ్రాంతి రీజినల్ మేనేజర్ రంగన్న, రిటైర్డ్ మేనేజర్లు గోవింద్ రెడ్డి, బాలకృష్ణ సుబ్బరాయుడు, ఫక్రుద్దీన్, మాజీ ఎంపీపీ నాగేశ్వరరావు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేత క్రిష్టప్ప, శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన మృతి వైఎస్ఆర్సిపి పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు.ఓబులేసు కుటుంబ సభ్యులతో పాటు ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, ఓబులేసు అభిమానులు పాల్గొన్నారు.

18న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 18వ తేదీన జరుగుతున్నటువంటి రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు స్థానిక ప్రెస్ క్లబ్లో ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతులయ్య,నియోజకవర్గ అధ్యక్షుడు శివ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టల్ సమస్య పరిష్కరించుకునేందుకై ఈనెల 18న కలెక్టరేట్ మహాధర్నాని జయప్రదం చేయాలని తెలిపారు. అదేవిధంగా ఇప్పుడున్న టువంటి రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థు లకు పెద్దపీట వేస్తానని, కనీసం విద్యార్థులకు ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో కనీసం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలేని స్థితిలో ఉండడం చాలా బాధాకరమ న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు సాయి, కిరణ్, చరణ్ కుమార్, త్రివిక్రమ్, జయవర్ధన్, మురళి,మంజు, యాసీన్, కుళ్లాయప్ప, రాజా, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ గర్జనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-సోమందేపల్లి: రాజకీయ సామాజిక ఆర్థిక అభ్యున్నతి కోసం అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం గుంటూరు విజయవాడ లో ఈనెల 23వ తేదీన నిర్వహిస్తున్న ప్రజా సింహగర్జన కార్యక్రమానికి అశేష బిసి ఎస్సి ఎస్టి, మైనార్టీ సోదరులు అశేషంగా తరలివచ్చి మన ఐకమత్యాన్ని చాటుకుందాం అని మండల కేంద్రంలోని బీసీ నాయకులు తెలియజేశారు. అగ్రవర్ణాల రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం మన ఐకమత్యాన్ని నిర్వీర్యం చేస్తూ వారికి బానిసలుగా మారే బానిసత్వంతో నలిగిపోతున్న ఈ సమాజ కుళ్ళును కడిగేద్దాం అట్టడుగు వర్గాల సమయాన్ని స్థాపితం రాష్ట్ర దేశ భవిష్యత్తుకు బాటలు వేద్దాం అన్నారు. అనంతరం సంబంధిత గోడ పోస్టర్ ను విడుదల చేశారు. విజయవాడ జాతీయ రహదారి సమీపంలో నీ నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రాంగణంలో ఈనెల 23వ తేదీన సాయంత్రం నాలుగు గంటల నుండి కార్యక్రమం మొదలవుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు శంకరప్ప, నరసింహులు,ఈశ్వరప్ప,సురేష్ కుమార్ ,రామాంజనే యులు, మూర్తి , మైలారే ,ఉపేంద్ర, ఆంజనేయులు, రామంజి ,లక్ష్మీనారాయణ ,నాగరాజు మైలారి పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశం ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని ప్రెస్ క్లబ్లో సోమవారం ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే.వి. రమణ ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. కాటమయ్య, హాజరవుతున్నారనీ తెలిపారు. ఈ సమావేశంలో రైతు ల యొక్క సమస్యలను చర్చించడం జరుగుతుంది అని తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతులకు , కౌలు రైతులకు, ప్రతి ఎకరంనకు పదివేల రూపాయలు సాగు సాయం చేయాలని, కేరళ ప్రభుత్వ తరహాలో రైతుల రుణ విముక్తి చట్టాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం కూడా తీసుకొని వచ్చి అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలనీ, 50 సంవత్సరాలు పూర్తయిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలనీ వారు డిమాండ్ చేశారు. సాగులో ఉన్న ప్రతి రైతుకు సాగు పట్టవ్వాలి అని, రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్ బిగించరాదు అని, హంద్రీనీవా కాలువ మరమ్మతులు వెనువెంటనే చేపట్టాలి అని తెలిపారు. దీంతోపాటు రైతులకు అవసరమైన మరిన్ని విషయాలపై కూడా తీవ్రంగా చర్చించబడునని తెలిపారు. కావున ప్రతి రాజకీయ పార్టీ నాయకులు, పట్టణ మేధావులు, రైతుల సంక్షేమం కోరే ప్రతి ఒక్కరు, ప్రజాసం ఘాల నాయకులు ,స్వచ్ఛంద సేవా సంస్థలు వివిధ రకాల సంఘాల నాయకులు, రైతులు, మేధావులు రైతుల సంక్షేమం కోసం జరిగే చర్చలలో ప్రతి ఒక్కరూ పాల్గొని, రైతులు దేశానికి వెన్నెముకని, రైతుల జీవితాలలో వెలుగు నింపడానికి ,రైతులు అప్పుల ఊబిలో కూరు కొని పోకుండా ఉండాలని, వలసలు బాట పట్టకుండా ఉండాలని ,ప్రతి ఒక్కరు సహకారాలు అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

న్యాయవాదుల కృతజ్ఞతాభినందన సభ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నామారామయ్య కళ్యాణమండపం నందు ఆదివారం పెనుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన వైయస్సార్ లా నేస్తం లబ్ధిదారులు యువ న్యాయవాదులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతాభినందన సభ నిర్వహించారు. మొదటగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు మాలగుండ్ల శంకర్ నారాయణ, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ మాట్లాడుతూ మొదటగా న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఇటువంటి కార్యక్రమాన్ని ఎక్కడ చేపట్టలేదని, వీరికి ఆలోచన రావడం ఎంతో మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా మంచి శు భపరిణామం అని వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సహాయానికి కృతజ్ఞతా భావంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం మంచిదని వారు తెలుపుతూ కార్యక్రమ వివరాలను తెలిపారు. వైయస్సార్ లా నేస్తం యువ న్యాయవాదులకు ఎంతగానో ఉపయోగపడిందని, ప్రతి యువ న్యాయవాదికి నెలకు 5000 రూపాయలు చొప్పున మూడు సంవత్సరాల పాటు 41 కోట్ల 52 లక్షల రూపాయలు ఇంతవరకు మంజూరు అయ్యాయని, అలాగే న్యాయవాదుల సంక్షేమ నిధికి 100కోట్ల కేటాయించారని, యువ న్యాయవాదులకు ప్రాక్టీస్ లేనప్పుడు వారు పేదరికంలో ఇబ్బంది పడకూడదని, ఉద్దేశంతో వారికి అవసరమైనటువంటి పుస్తకాలు కంప్యూటర్లు తీసుకోవడానికి మరియు మనోధైర్యంతో కేసులు వాదించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఉద్దేశంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నప్పుడు లాయర్లు విన్నపాన్ని మన్నించి లాయర్లకు అవకాశం కల్పించాలని, అలాగే న్యాయ రాజధాని కర్నూల్ లో ఏర్పాటు చేయడానికి అలాగే న్యాయ విశ్వవిద్యాలయాన్ని కర్నూలు ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నాడని కృతజ్ఞతా భావంతో న్యాయవాదులు పనిచేయాల్సిన అవసరం ఉన్నదని వారు తెలిపారు. అలాగే అనారోగ్యంతో గాని అకాలంగా న్యాయవాదుల మరణిస్తే భార్ అసోసియేషన్ నుంచి 400000 లక్షల రూపాయలు ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ కింద 400000 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని, అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వము న్యాయవాదులకు చేస్తున్నదని కోవిడ్ సమయంలో ప్రాక్టీస్ లేనప్పుడు ప్రభుత్వం ఎంత గాను చేయూత అందిం చిందని ముఖ్యమంత్రి సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి న్యాయవాదులు ప్రజాప్రతినిధులు పాల భిషేకాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మెంబర్ రొళ్ళ మాధవి, ఓబుళపతి, ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, జడ్పిటిసి శ్రీరాములు, ఇతర ప్రజాప్రతినిధులు న్యాయవాదులు పాల్గొన్నారు.

వర్షాలు కోసం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చిలుమత్తూర్ రూరల్ : చిలమత్తూరు పంచాయతీ పరిధిలోని కాపు చెన్నంపల్లి గ్రామ పరిధిలోని ఎర్ర కొండ అటవీ ప్రాంతంలో వెలసిన పాలమరాజుల స్వామికి గ్రామస్తులు ఆదివారం వర్షాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం తెల్లవారుజాము నుండి స్వామివారిని, రంగురంగుల పుష్పాలతో అలంకరించి, భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో నైవేద్యాల సమర్పించి,సకాలంలో వర్షాలు పడి, పంటలు పండా లని, పశువులకు, పంటలకు, రోగాలు దరి చేరకూడ, కాపాడాలని మొక్కుబడులు తీర్చుకున్నారు. హాజరైన వారందరికీ, తీర్థ ప్రసాదములు తోపాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర - పెనుకొండ : నియోజకవర్గం కేంద్రం నందు ఆదివా

రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రొద్దం, సోమందేపల్లి, మండలాల మండల కమిటీ, యూనిట్ ఇంచార్జ్, భూత్ ఇన్చార్జ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె. పార్థసారథి పాల్గొన్నానీ నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి బుత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉన్నదని ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా చూసుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆయన దిశా నిర్దేశం చేశారు. మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ,కన్వీనర్లు సిద్దలింగప్ప, నరహరి,సిద్దయ్య, రవిశంకర్, సూరి ,ట్రైనర్స్ నరేష్ యాదవ్, నవీన్ కుమార్, హరి రెడ్డి,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

దాసిరెడ్డిని అభినందించిన చంద్రబాబు

విశాలాంధ్ర-రొళ్ల: మన టిడిపి యాప్ ను చురుకుగా వినియోగిస్తూ

తెలుగుదేశం పార్టీ కోసం ఒక డిజిటల్ సైనికుడిగా నిరంతరం శ్రమిస్తున్న తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు దాసిరెడ్డిని తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. గురువారం విజయవాడలో జరిగిన నియోజకవర్గ పార్టీ సమావేశంలో దాసిరెడ్డి అభినందన లేఖను చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు పార్టీకి సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రంలో జరుగుతున్నా అరాచకాలు అన్యాయలను ప్రజలకు చేరువయేలా మన టిడిపి యాప్ ద్వారా అవగాహనా కల్పిస్తూ 10 వేల పాయంట్లు సాధించడం గర్వించదగ్గ విషయమని చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపినట్లు అయన వివరించారు. మీకృషిని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు గుర్తుపెట్టుకొం టుందని, ఇదే చొరవ చూపి యాప్ వినియోగం లో మరింత స్ఫూర్తి గా నిలచి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చంద్రబాబు నాయుడు ఆకాంక్షించినట్లు దాసిరెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ మార్పు కోసం మన టిడిపి యాప్ ను అందరూ వినియోగించేలా చేయడం మనందరి బాధ్యత అని తెలిపారు.

బియ్యం,కందిపప్పు విక్రయ కేంద్రం

విశాలాంధ్ర - హిందూపురం: నిత్యావసరాల ధరలు అధికంగా



పెరుగుతున్నందున జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణం నందు హోల్ సేల్ ఫుడ్ గ్రేయాన్ అస్సోసియేషన్ వారి తరపున, సోనా మాసూరి బియ్యం 1కేజీ 44.00 రూపాయలు, కంది పప్పు 1 కేజీ 135.00 రూపాయలు పంపిణి చేసే విధంగా హిందూపురం పట్టణం మునిసిపల్ కాంప్లెక్స్ రూమ్ నంబరు 14 నందు ప్రేత్యేక కౌంటర్ ను మండల తహసీల్దార్ హసీనా సుల్తానా ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఛాంబర్ ఆఫ్ కమర్స్ చైర్మన్ బైసాని రాం ప్రసాద్ హాజరయ్యారు. హోల్ సెల్ డిలర్లు, పౌరసరఫరాల డిప్యుటీ తహసీల్దార్ ఆరతి పాల్గొన్నారు.

గుండె నొప్పితో వివాహిత మృతి

విశాలాంధ్ర - నల్లమాడ : మండల కేంద్రము లోని కంసల రాజేశ్వరి(52) ఆదివారం గుండె నొప్పితో ఇబ్బంది పడుతూ మృతి చెందిందీ. భర్త గంగాద్రాచారి వివరాల మేరకు ఉదయం ఛాతి ఎడమ వైపు నొప్పి గా వుందని, దీంతో బాధ పడుతూ మృతి చెందినట్లు తెలిపారు. గ్రామస్తులు సమాచారం మేరకు మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డి సంఘటనాస్థలానికి చేరుకుని మృతురాలు వివరాలు తెలుసుకునీ కుటుంబాన్ని ఓదార్చి సంతాపం తెలియజేశారు.

భూహక్కు దారులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర బ్యూరో- శ్రీ సత్యసాయి : ధర్మవరం నియోజకవర్గం, ముదిగుబ్బ మండలం , పొడరాళ్ళపల్లి గ్రామ సమీపంలో జిల్లేడుబండరిజర్వాయర్ పేరిట స్థానిక ఎమ్మెల్యే కమిషన్లకి కక్కుర్తి పడి పొడరాళ్ళపల్లి, మంగళమడక, గోపా లాపురం, గ్రామాల భూ నిర్వాసితులకు న్యాయం చేయకుండా దౌర్జన్యం గా పనులు చేయిస్తున్నందున భూ నిర్వాసితులతో కలసి జిల్లేడు బండ ప్రాజెక్ట్ ని ఆదివారం సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ధర్మవరం ప్రాంతం రైతన్నలకు న్యాయం చేయాలంటే అనేక ప్రాజెక్ట్ లు వున్నాయి వాటిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని,ఇలాంటి ప్రాజెక్ట్ల ద్వారా వైస్సార్సీపీ నాయకులకు సద్వినియో గం అని హితవు పలికారు. అనంతరం అక్కడి నుండి పొడరాళ్లపల్లి గ్రామానికి వెళ్లి గ్రామ రచ్చబండ దగ్గర గ్రామ రైతన్నలతో ముఖాముఖి నిర్వహించడం తో ఆ గ్రామ రైతులు గోనుగుంట్ల సూర్యనారాయణకి ఆత్మీయ స్వాగతం పలికి, తమ కు జరుగుతున్న అన్యాయ్యాన్ని చెప్తూ రైతన్నలు కంటతడి పెట్టుకు న్నారు.గోనుగుంట్ల సూర్యనారాయణ రైతన్నలతో మాట్లాడుతూ జిల్లేడు బండ

భూ నిర్వాసితులకు అండగా ఉంటామని చట్టంద్వారా మీకు న్యాయం జరిగేలా చూస్తామని రైతన్నలకు హామీ ఇచ్చారు. అనంతరం ముదిగుబ్బ మండలం ఎన్ఎస్పి కొట్టాలకు చెందిన గడ్డం జయప్రకాష్ అనే వ్యక్తి ఇటీవల యాక్సిడెంట్ జరిగి గాయాలతో బాధపడుతున్న గడ్డం జయప్రకాష్ ఇంటికి వెళ్లి అతడిని పరామర్శించి వైద్యం ఖర్చుల నిమిత్తం 20000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ నారాయణస్వామి, దేవేందర్ రెడ్డి, సోముల ప్రకాష్ నాయుడు, జయప్రకాష్, పెద్దఎత్తున రైతులు,మహిళలు , వరదాపురం సూరిఅభిమానులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 40 వార్డులలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పట్టణ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రకటించిన షెడ్యూల్ తేదీలలో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. సచివాలయ అధికారులు, సంబంధిత మున్సిపల్ అధికారులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు అందరూ కూడా పాల్గొని ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తారని తెలిపారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్లను ఇవ్వడం జరుగుతుందని, ఇందులో కుల, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ, మరణ ధ్రువీకరణ, కౌలు గుర్తింపు కార్డులు, న్యూట్రిషన్ ఫర్ ట్రాన్సాక్షన్, న్యూట్రిషన్ ఫర్ కరెక్షన్, కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్లు తొలగింపు, వివాహ ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, ఫ్యామిలీ మెంబర్, ఆధార్ కార్డుతో ఫోన్ నెంబర్ లింకు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన గల సర్టిఫికెట్లను ఉచితంగా ఇవ్వబడును అని తెలిపారు. గత కొన్ని రోజులుగా వార్డు వాలంటీర్లు ఈ కార్యక్రమం పైన ఇంటింటికి తిరగడం జరిగిందని వారు తెలిపారు. ఇచ్చిన షెడ్యూల్ తేదీలలో ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

కృత్తిమ వర్షాలు కురిపించాలి

విశాలాంధ్ర బ్యూరో - శ్రీ సత్య సాయి : ఈ ఏడాది రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే మేఘ మదనం పద్ధతి ద్వారా కృత్తిమ వర్షాలు కురిపించా ల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని మండలాల్లోనూ కృత్తిమ వర్షాలు కురిపించి రైతన్నలను ఆదుకోవాలని సిపిఐ నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి విత్తనాలను ఎరువులను ఉచితంగా సరఫరా చేయాలని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబు తోనే రాష్ట్రానికి భవిష్యత్తు

విశాలాంధ్ర - ముదిగుబ్బ : ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మభ్యపెట్టి

అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం ముదిగుబ్బ మండలంలోని కొడవండ్లపల్లి పంచాయతీ లో ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన స్త్రీకి "ఆడబిడ్డ నిధి" కింద నెలకు 1500, "తల్లికి వందనం"పథకం కింద ఏడాదికి కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా 15000 వేలు, "దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగాను, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలా అండగా ఉంటామని.. అదేవిధంగా రాష్ట్రంలోనే నిరుద్యోగ యువకులకు యువగళం నిధి"కింద నెలకు 3000 వేల రూపాయలు అందివ్వనున్నట్లు వివరించారు. కార్యక్రమంలోతెలుగు రాష్ట్ర రైతు కార్యదర్శి రమేష్ బాబు, మండల కన్వీనర్ కర్ణం ప్రభాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, కొడవండ్లపల్లి గ్రామస్తులు చిన్నారాయణ, నాగప్ప, మల్లేష్, హరినాథ్, నారాయణ స్వామి, ప్రభాకర, రామకృష్ణ, హరినాథ్, చిన్న సుబ్బరాయుడు, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పేదలకు కొండంత భరోసా

విశాలాంధ్ర-మడకశిర : వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు కొండంత భరోసా కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతు న్నామ ని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు.మండలం చందకచర్ల గ్రామంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్ అందిస్తున్న పథకాలను వివరిస్తూ లబ్ధి పొందిన కుటుంబ సభ్యులకు అందించి సమస్యలను తెలుసుకున్నారు. కార్పొరేషన్ చైర్మన్ నళిని రంగేగౌడ్, మండల కన్వీనర్,సింగల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి,స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు బిఎల్ రామకృష్ణ,నాగరాజు గౌడ్,ఎంపీపీ కవితా సత్యనారాయణ రెడ్డి,జ డ్పిటిసి సరోజమ్మ గారి మూర్తి,మాజీ ఎంపీపీ బజ్జప్ప,సర్పంచులు ప్రభావతి దేవల నాయక్,మనూరు తిమ్మారెడ్డి,హనుమంతగౌడ్,ఆర్మీ మూర్తి,గీత అంజన్ మూర్తి, ఎంపీటీసీలు,శ్రీరామ్ రెడ్డి,గోపాల్ నాయక్,కామరాజు,కౌన్సిలర్లు మేఘన రమేష్, మల్లేషప్ప,దివాకర్,మండల సచివాలయ కన్వీనర్ నాగేంద్ర, నారాయణ స్వామి, నాగరాజు,శ్రీనివాసులు,ఫీల్డ్ అసిస్టెంట్ రవి,వైఎస్ఆర్సిపి నాయకులు జిల్లెడగుం ట మంజునాథ్,కొత్తలం నరసింహప్ప,నాగరాజు,సతీష్ రెడ్డి,పుట్టయ్య,హరి, శేషు, గోపాలప్ప,ఏకేశివ,అశోక్,బాలు,చాకలిరాజు,తిమ్మరాయుడు,విజయ్,పాల్గొన్నారు.

ఉపాధి పనుల పై సామాజిక తనిఖీలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండలంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు ఎస్ఆర్పి కాంతయ్య ఆధ్వర్యంలో డిఆర్పిలు తనిఖీలు నామమాత్రంగా నిర్వహించారు. 2022 ఏప్రిల్ నుండి 2023 మార్చి 31వ తేదీ వరకు ఉపాధి హామీ కూలీలకు రెండు కోట్ల 99 లక్షలు పంచాయతీ రాజు కింద మెటీరియల్ పనులు మూడు కోట్ల 15 లక్షలు పనులు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 15 పంచాయతీల్లో 1106 పనులు నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లోనూ జరిగిన ఉపాధి పనులను డిఆర్పిలు పరిశీలించి అక్రమా లు జరిగింటే రికవరీకి రాయాల్సి ఉంది. అయితే గ్రామాల్లో గ్రామ సభలో నిర్వహించకుండా ఈ పనులను తనిఖీ చేశారు. ఇందులో పలు అక్రమాలు చోటు చేసుకున్న వాటిని వెలికి తీయకుండా ఉద్యోగులకు వీరు సహకరించారు. ఇన్ని కోట్ల పనులకు గాను 22 వేల 169 రూపాయలు మాత్రమే రికవరీ వసూ లు చేశాను కోట్ల పనులు జరిగిన కూడా అవినీతిని వెలుగులోకి తీసుకు రాలేదని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. కేవలం నాలుగు రోజులు మాత్రమే గుట్టి చప్పుడు కాకుండా గ్రామాల్లో పర్యటించి నామమాత్రంగా నివేదికలు తయా రు చేశారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయం వద్ద బహిరంగ సమావేశాన్ని ఉదయం 9 నుండి 11 గంటలకి ఈ బహిరంగ సమావేశాన్ని ముగించారు. దీనితో గ్రామాల ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ఈ పనులపై జిల్లా కలెక్టర్ జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పిడి రామాంజనేయులు, ఏపీ డి రఘునాథరెడ్డి, ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, ఎంపీడీవో సిద్ధారెడ్డి, టి డి ఓ రమణారెడ్డి, ఏవిడి రాజు, ఏపీవో నాగిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తొగట వీధిలో గల చౌడేశ్వరి దేవి 28వ

జయంతి వేడుకలు ఆలయ అభివృద్ధి సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించు కున్నా రు. ఈ జయంతోత్సవ వేడుకలు ఈనెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నరు. ఇందులో భాగంగా నాలుగవ రోజు ఆదివారం ఉదయం మహా గణపతి పూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన ను అర్చకులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ కోశాధికారి దాసరి వెంకటేశులు (చిట్టి) ఉభయ దాతలుగా వ్యవహరించి, అమ్మవారికి నూతన పట్టు వస్త్రములను సమర్పించారు. నూతన పట్టు వస్త్రాలతో పాటు వివిధ పూలతో అర్చకులు అమ్మవారిని అలంకరించిన వైనం, భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం సాయంత్రం ఉయ్యాలో ఉత్సవమును మహిళలచే నిర్వహించి, లలితా సహస్రనామ పారాయణము, కుంకుమార్చన, తీర్థ ప్రసాదములు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి కమిటీ తరఫున పదిమంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ .1,500 చొప్పున 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా ఆలయ అభివృద్ధి సంఘం అందించారు. అనంతరం ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ఈనెల 13న అమ్మవారికి పూల అలంకరణ, 14న గాజుల అలంకరణ ,15న కూరగాయల అలంకరణ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బివి. రమణ, కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ, కమిటీ సభ్యులు, కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకోసం జూలై నెల 17వతేదీన సోమ వారం "స్పందన" గ్రీవెన్స్ కార్యక్రమాన్ని యథాతథంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతోపాటు గ్రామ,మండల,డివిజన్ స్థాయిలో కూడా చేపడుతు న్నట్లు తెలిపారు.పుట్టపర్తి కలెక్టరేట్లో స్పందన హాలు నందు జిల్లా స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతలు స్వీకరిస్తారు. జిల్లా స్థాయిలో స్పందన కార్యక్రమం జిల్లా కేంద్రంలోని పుట్టపర్తి కలెక్టరేట్లో స్పంద న హాలు నందు ఉదయం 9.30 గంటలనుండి స్పందనకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజలు వారి వారి సమస్యలను వినతులు రూపంలో అందజేయాలని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీ, ఆధార్ కార్డ్ నకలు మరియు ఫోన్ నెంబర్ అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరు సామాజిక దూరం పాటించాలన్నారు.సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించుచున్నట్లు కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఆరోగ్యం పట్ల ప్రజలు అందరూ ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని డాక్టర్ కేవీ. నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ వీధి కరెంట్ ఆఫీస్ ఎదురుగా గల వాసవి హాస్పిటల్లో ఆదివారం ఉచిత శిబిరాన్ని నిర్వహించా రు. ఈ శిబిరం వాసవి హాస్పిటల్ ఆధ్వర్యంలో, వశిష్ట మెడికల్ స్టోర్ నేతుత్వంలో నిర్వహించారు. అనంతరం డాక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరానికి 123 మంది రోగులు రావడం జరిగిం దని, వైద్య చికిత్సలతో పాటు, బిపి, షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ శిబిరంలో కీళ్లు, మోకాళ్లు నొప్పు లు,కీళ్ల వాపులు, నడుము నొప్పి, కీళ్లు బిగుసుకుపోవడం, భుజం, నడుము నొప్పులు,బరువు తగ్గడం,జ్వరం రావడం,తీవ్రంగా అలసట చెందడం, బలహీనత పడటం లాంటి వాటికి వైద్య చికిత్సలను అందించి, రోగులకు తగిన సలహాలు, సూచనలుతో పాటు ఆరోగ్య విషయంలో పాటించవలసిన సూత్రాలను కూడా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహర్, రాజేష్, మెడికల్ రిప్ ఎజార్స్,సిస్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పాండురంగ స్వామి దేవాల యములో ఆదివారం పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా వారి ఆశీస్సు లతో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో బాలవికాస్ సెంటర్ ను కన్వీనర్ ఆచారి కుమార్తె మహేశ్వరి సమక్షంలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఉదయం పది గంటలకు తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కన్వీనర్ ఆచారి, బాల వికాస్ గురువులు ఆదిలక్ష్మి, ఉమామహేశ్వరి, విద్యాసాగర్ సాంబశివుడు శేషాచారి పాల్గొన్నారు.

బోనాల పండుగ లో చీరల పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 13వ వార్డులో సాంప్రదాయ పద్ధంగా వస్తున్న బోనాల జాతర సందర్భంగా ఆదివారం బిజెపి పట్టణ అధ్యక్షులు డిష్ రాజు, భార్య విజయలక్ష్మి దంపతుల చేతులు మీదుగా బోనాలతో వచ్చిన 150 మంది మహిళలకు చీరలను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నేడు భారతదేశంలో సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా ఉందని,ఇతర దేశాల వారు మన దేశ సంప్రదాయా లను అలవాటు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావన అనేది తప్పనిసరిగా ఉండాలని, మనశ్శాంతికి సుఖవం తమైన జీవితానికి అది నిదర్శనం అవుతుందని తెలిపారు. ఈ చీరల పంపిణీ గత ఆరు సంవత్సరాలుగా నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని,తృప్తిని ఇచ్చిందని వారు తెలిపారు.తొలుత అమ్మవా రికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.తదుపరి మహిళలు దంపతు లకు కృతజ్ఞతలను తెలియజేసి,ఆశీస్సులను అందజేశారు.వార్డు పెద్దలు పోతలయ్య, వెంకటేశులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులకు సన్మానం

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలో ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ లో

అనంత పురం జిల్లా పరుశు రరాం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి బ్రాహ్మణ సంఘం నాయకులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి బ్రాహ్మణ సంఘం నాయకులు బ్రాహ్మణులు పెద్దయెత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం నుంచి వివిధ సేవా కార్యక్రమాలు అదేవిధంగా రాజకీయ రంగం లో ఉన్నటు వంటి బ్రాహ్మణులను సన్మానించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గం ఇంఛార్జిమరియు కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు జి యం శేఖర్ ను పూలమాలతో సత్కరించి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.